ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.06.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రిగా మూడవ సారి నరేంద్రమోదీ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. పిఎం కిసాన్ నిధి విడుదలకు సంబంధించిన ఫైల్ పై ప్రధానమంత్రి తొలి సంతకం చేశారు.

2. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

3. యాసంగి సీజన్ లో 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిపి 8.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో సుమారు 10 వేల 355 కోట్లు జమ చేశామని ప్రభుత్వం తెలిపింది.

4. రాష్ట్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**PM TOOK CHARGE**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో మూడవసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. వెంటనే PM కిసాన్ నిధి 17వ విడత నిధుల విడుదలకు అనుమతిస్తూ మొదటి దస్త్రంపై సంతకం చేశారు. దీని వల్ల 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. దాదాపు 20 వేల కోట్ల రూపాయలు పంపిణీ చేయబడుతుంది. కొత్త ప్రభుత్వం తీసుకున్న తొలి నిర్ణయం రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తోందని ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశంలోని రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందన్నారు. అందుకే మరోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రైతు ప్రయోజనాలకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేశామన్నారు. రాబోయే రోజుల్లో రైతులు , వ్యవసాయ రంగానికి మరింత కృషి చేయాలని తమ ప్రభుత్వం కోరుకుంటోందన్నారు.

(ANI)

Bandi sanjay kumar

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో ఆయన ఇవాళ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తనవంతుగా కృషి కొనసాగిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని, ఈ మేరకు కేంద్ర సహాయం అందే విధంగా తోడ్పాటును అందిస్తానిని అన్నారు. కరీంనగర్ ప్రజలకు ఎ ల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు. తనపై నమ్మకంతో అప్పగించే బాధ్యతలను చిత్త శుద్ధితో నిర్వహిస్తానని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.

PTC, karimnagar

**CM GREETINGS**

ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి.కిషన్‌రెడ్డి , బండి సంజయ్ , రామ్మోహన్ నాయుడు , పెమ్మసాని చంద్రశేఖర్ , భూపతిరాజు శ్రీనివాస వర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం ప్రభుత్వం నుంచి తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని వారిని ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డి కోరారు.

(PN)

**PROCUREMENT**

యాసంగి సీజన్ లో 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయని ప్రభుత్వం వెల్లడించింది. ధాన్యం విక్రయించిన మూడు రోజుల్లోనే దాదాపు 8 లక్షల 35 వేల మంది రైతుల ఖాతాల్లో 10 వేల 355 కోట్ల రూపాయలు జమ చేసినట్లు తెలిపింది. అత్యధిక ప్రాంతాల్లో ధాన్యం సేకరణ పూర్తయిందని పేర్కొంది. మరో పది రోజుల పాటు కొనుగోలు

కేంద్రాలకు ధాన్యం రావచ్చని అంటూ.... ఈ నెలాఖరు వరకు అవసరమైన ప్రాంతాల్లో కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆదేశాలు జారీ చేసింది.

(PN)

GHMC

జంటనగరాల్లోని ప్రజా సమస్యల సత్వర పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జీ హెచ్ ఎం సీ ఇన్చార్జీ కమిషనర్ అమ్రపాలి సూచించారు. ఈ రోజు జీ హెచ్ ఎం సీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్రపాలి మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని సూచించారు. పెద్ద సంఖ్యలో నగరవాసులు ప్రజావాణిలో తమ సమస్యలపై అర్జీలను అందచేస్తున్నందున జోనల్ వారిగా వాటిని నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత తో పాలు వివిధ విభాగాల అధిపతులు కూడా పాల్గొన్నారు.

(Desk)

**INFLOWS**

శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహనం మొదలైంది. ఎగువ భాగంలోని సుంకేసుల జలాశయం నుంచి 4 వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో వస్తోంది. కర్ణాటకలో కురిసిన వర్షాలతో సుంకేసులకు భారీ ప్రవాహం వస్తుండటంతో నీటిని అక్కడి నుండి శ్రీశైలానికి వదులుతున్నారు. అటు జూరాలకు కూడా 3 వేల క్యూసెక్కులు , తుంగభద్ర జలాశయానికి 4 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని సాగునీటి పారుదల అధికారులు తెలిపారు.

(Desk)

**నాగార్జున సాగర్**

నాగార్జున సాగర్ లో నీటి నిల్వలు అడుగంటాయి. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 504.50 అడుగులుగా ఉంది. ఎగువ నుంచి ఎలాంటి ఇన్ఫ్లో లేకపోవడంతో డెడ్

స్టోరేజి కన్నా 5 అడుగుల నీరు తక్కువగా ఉంది. దీంతో ఎసెల్విసి ద్వారా హైదారాబాద్ తాగునీటి అవసరాలకు 800 క్యూసెక్కుల నీరు మాత్రమే బయటకు వదులుతున్నారు.

పిటిసి, నల్గొండ

**RAINS**

రాష్ట్రంలో నేటి నుంచి మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ నిజామాబాద్ , సిరిసిల్ల, నల్లగొండ , జనగామ, సిద్దిపేట , యాదాద్రి, సంగారెడ్డి , రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్ , మెదక్ , గద్వాల, నారాయణపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది.

(PN)

**SIRCILLA**

వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సాగులో మెలకువలను సూచించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన తరువాత ఖచ్చితంగా రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ , వ్యవ సాయ శాఖ గుర్తింపు ఉన్న పత్తి విత్తనాలు మాత్రమే సాగు చేయాలని కోరారు. జిల్లాలోని రైతులు విత్తనాలు, ఎరువుల విషయంలో ఆందోళన పడవద్దని, వ్యవసాయశాఖ అధికారుల సూచన మేరకు విత్తనాలు, ఎరువులు వాడాలని తెలిపారు.

(PTC, సిరిసిల్లా)

**NIRMAL**

ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికార యంత్రాంగానికి సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను శాఖల వారిగా పరిశీలించి నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించడానికి

అధికారులు చొరవ చూపాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని స్థాయిల్లో ప్రజావాణి నిర్వహించడంతో వచ్చిన అర్జీలను కూడా స్థానికంగా పరిష్కరించాలని సూచించారు.
(PTC, నిర్మల్)

**SENSEX ALL TIME HIGH**

దేశంలో స్టాక్ మార్కెట్లు గతంలో లేనంత అత్యధిక స్థాయిలో ఈరోజు వాణిజ్య లావాదేవీలు కొనసాగిస్తున్నాయి. సెన్సెక్స్ మొట్టమొదటిసారిగా 77వేల మార్కును అధిగమించింది. రిజర్వ్‌బ్యాంకు స్థూల దేశీయోత్పత్తి వృద్ధి అంచనాలను 2024-25 సవంత్సరంలో 7.2శాతానికిపైగా చూపడం, తాజాగా విదేశీ నిధుల రాకడ మొదలైన అంశాలు ఇందుకు కారణం. ఈ ఉదయం లావాదేవిల్లో బీఎస్.సీ సెన్సెక్స్ 386 పాయిట్లు పెరిగి 77వేల 79 పాయింట్లకుపైగా లావాదేవిలు కొనసాగిస్తుండగా, జాతీయ స్టాక్ ఎక్స్ ఛెంజ్ 122 పాయింట్లు పెరిగి 23వేల 412 పాయింట్లవద్ద లావాదేవీలు కొనసాగిస్తోంది.
(NSD)

**CYBER SECURITY**

సైబర్ సెక్యూరిటీ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ అధ్యర్యంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ సంచాలకురాలు విమలారెడ్డి తెలిపారు. ఇంటర్ , డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ , పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన వారు సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్ , డిప్లొమా, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ మేనేజ్మెంట్ , ఎథికల్ హ్యాకింగ్ తదితర కోర్సులకు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 23 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
(PN)

**వేములవాడ**

దక్షిణ కాశీగా పేరొందిన, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వేసవి సెలవులు ముగుస్తుండడంతో రాష్టంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువ జాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ లైన్ లలో బారులు తీరారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన

కోడె మొక్కు చెల్లించుకునేందుకు సైతం భక్తులు భారులు తీరారు. స్వామి వారి దర్శనానికి 4గంటల సమయం పడుతుంది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈవో రామకృష్ణ నేతృత్వంలో అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్లా

**WANAPARTHY**

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయం ఈరోజు ప్రజావాణి నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ , రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నా రెడ్డి పాల్గొన్నారు. ప్రజావాణి దరఖాస్తు స్వీకరణ , రసీదు జరీ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులకు వివరించారు. ప్రజల వినతులను శాఖల వారిగా పరిశీలించి సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని ఈ సందర్భంగా చిన్నా రెడ్డి అధికారులకు సూచించారు.

(PTC, వనపర్తి)